# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.02.01.2019.**

**చిన్న పిల్లలు తినే కల్తీ ఆహార పదార్థాల తయారి కేంద్రంపై టాస్కఫోర్స్ పోలీసుల దాడి**

విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై కమీషనర్స్ టాస్కఫోర్సును మరింత బలోపేతం చేసి అసాంఘిక కార్యక్రమాలు మరియు ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే వ్యాపారస్తులపై గట్టి నిఘా పెట్టి వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలో టాస్కఫోర్సు పోలీసు వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు టాస్కఫోర్సు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు తన సిబ్బందితో కలసి విజయవాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, చిట్టినగర్, కె.ఎల్.రావు నగర్‌లోని రెండంతస్తుల ఒక ఇంటిలో క్రింద పోర్షన్‌లో గుడౌన్ ఏర్పాటు చేసుకుని ఎటువంటి అనుమతి లేకుండా అక్రమ మార్గంలో ఎక్కువ నగదును సంపాదించాలనే ఉద్దేశ్యంతో చిన్న పిల్లలు తినే ఆహాక పదార్థాలను తయారు చేస్తున్న ఇంటిపై దాడిచేసి దానికి సంబందిచిన ముగ్గురు వ్యక్తులను ది. 02. 01. 2019న అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి సుమారు ***రూ.25 లక్షల విలువైన మేకింగ్ మిషన్లు-8, గ్యాస్ బండలు-3, ఎయిర్ కంప్రెషర్‌లు-4 మరియు చిన్న పిల్లలు తినే తినుబండారాల ప్యాకేట్లను మరియు ప్లాస్టిక్ డబ్బాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

వివరాలలోకి వెళ్ళితే...ది.02.01.2019న విజయవాడ, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిట్టి నగర్, కె.ఎల్.రావు నగర్‌లోని ఒక ఇంటిలో క్రింద పోర్షన్ గుడౌన్‌లో అక్రమంగా కల్తీ ఆహారం పదార్థాలు ప్యాకేట్స్ తయారు చేస్తున్న విజయవాడకు చెందిన **మాధాల ప్రవీణ్ కుమార్(37)**అను వ్యక్తి గత కొంత కాలంగా సరైన లైసెన్సను లేకుండా మరియు అనుమతి లేకుండా చిన్నపిల్లల ఆరోగ్యానికి హానికలిగించే విధంగా ఎటువంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోకుండా పాచిపోయిన మరియు అపరిశుభ్రమైన రేగి పళ్ళు, ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే కెమికల్ రంగులు, జామ్‌లను చిన్న పిల్లలు తినే తినుబండారాలలో కలిపి తమారు చేసి వాటిని ప్యాకెట్లు మరియు ప్లాస్టిక్ డబ్బాలలో వేరు వేరు పేర్లతో ప్యాక్ చేసి వాటిని విజయవాడ పరిసర ప్రాంతాలలో షాపులకు అమ్మడం జరిగుతుంది. ఈ క్రమంలో టాస్కఫోర్సు ఏసిపి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు వారి సిబ్బందితో దాడచేసి దానికి సంబందించిన ఓనరు అయిన **మాధాల ప్రవీణ్ కుమార్(37)** అదుపులోకి తీసుకుని అతనితో కలసి గుమస్తాగా పని చేస్తున్న ఇద్దరు కనకరాజు మల్లికార్జున(40), తెల్లాకుల మనికంట(27)లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరు ఉండే ఇంటి క్రింద గుడౌన్‌గా ఏర్పాటు చేసుకుని ఎటువంటి లైసెన్స్ లేకుండా అపరిశుభ్రంగా ఆరోగ్య జాగ్రత్తలను తీసుకోకుండా, ఎటువంటి అనుమతి లేకుండా ప్రజలకు మరియు పిల్లల ఆరోగ్యం పాడు చేసేవిదంగా నిల్వ ఉంచిన ఆహార పదార్థలతో వేరు వేరు పేర్లతో ప్యాకేచేసిన ప్యాకెట్స్ మరియు ప్లాస్టిక్ డబ్బాలలో తయారు చేసిన కల్తీ ఆహార పదార్థలను ప్యాక్ చేసి వాటిని విక్రయిస్తున్న పై ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి సుమారు ***రూ.25 లక్షల విలువైన మేకింగ్ మిషన్లు-8, గ్యాస్ బండలు-3, ఎయిర్ కంప్రెషర్‌లు-4 మరియు చిన్న పిల్లలు తినే తినుబండారాల ప్యాకేట్లను మరియు ప్లాస్టిక్ డబ్బాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, “చేరువ” నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్కఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

--xx--